నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES



కరీంనగర్: 28వ డివిజన్ ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

## హ్యాట్రిక్ సాధించి రుణం తీర్చుకుంటా

- నాపై నమ్మకంతో సీఎం కేసీఆర్ మూడుసార్లు అవకాశం ఇచ్చారు
- నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు అఖండ మెజార్టీతో గెలిపించారు
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్‌తో కలిసి నామినేషన్ దాఖలు

.. 3లో



మానకొండూర్: నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ తదితరులు

## యాభై ఏండ్ల దరిద్రం కావాలా? అభివృద్ధి కొనసాగాలా?

.. 3లో

- విపక్షాల మాటలు నమ్మితే అధోగతే • కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ • 28, 29, 46 డివిజన్లలో విస్తృత ప్రచారం

ఐదు దశాబ్ధాల పాటు ఉమ్మడి రాష్ట్రంలో సాగు, తాగునీరు, కరెంటు లేక అనేక ఇబ్బందులు పడ్డామని, మళ్లీ ఆ దరిద్రం కావాలో? లేక పదేళ్లుగా స్వరాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కావాలో? ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. యాభై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణను అభివృద్ధి చేయకుండానే, మళ్లీ తమకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ కోరుతున్నారని, అలాంటి నాయకుల మాటలు నమ్మితే తెలంగాణ అంధకారం అవుతుందని సూచించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం నగరంలోని 28, 29, 46 డివిజన్లలో విస్తృత ప్రచారం సాగించగా, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మంత్రి ప్రసంగించారు. **- కార్పొరేషన్, నవంబర్ 9**

# నామినేషన్ల పండుగ

చొప్పదండి: ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రఫుల్ దేశాయ్‌కు నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్, తదితరులు



- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా దాఖలు • కరీంనగర్‌లో మంత్రి గంగుల మరో సెట్టు
- మానకొండూర్‌లో సాదాసీదాగా వేసిన రసమయి • చొప్పదండిలో సుంకె మూడు సెట్లు దాఖలు • ఆరో రోజు జిల్లాలో 45 నామినేషన్లు
- ఇప్పటి వరకు 97 దాఖలు • నేడు స్వీకరణకు ఆఖరి రోజు

..మధ్యపేజీలో

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గురువారం నామినేషన్ల పండుగ కనిపించింది. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో దాఖలు చేశారు. కాగా, కరీంనగర్‌లో పలువురు అభ్యర్థులు సాదాసీదాగా వేశారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ మరోసెట్టు వేయగా, మానకొండూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కొండగట్టులో పూజలు చేసి, సాదాసీదాగా నామినేషన్ దాఖలు చేశారు. చొప్పదండిలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మరో మూడు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, గురువారం ఒక్క రోజే జిల్లాలో 45 దాఖలవ్వగా, ఇప్పటి వరకు మొత్తం 97 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాగా, శుక్రవారం ఆఖరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ)**



ఇల్లందకుంట: టేకుర్తిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి

## గజ్వేల్ సొంత ఊరు అంటున్న ఈటలకు బుద్ధి చెప్పాలి

- 20 ఏండ్లు గెలిపించిన హుజూరాబాద్‌పై ఆయనకు కృతజ్ఞత ఏది?
- ఏడుసార్లు గెలిచినా అభివృద్ధి శూన్యం • ఒక్కస్కారి నాకు అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా • రామాలయాన్ని యాదాద్రిగా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి

.. 3లో

## కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే

- సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష
- జైపాల్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైంది
- చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- కొత్త జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 3 వేల మంది బీఆర్ఎస్‌లో చేరిక

.. 14లో

సిరిసిల్ల రిటర్నింగ్ కార్యాలయంలో అధికారి ఆనంద్ కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్, తదితరులు




## నాకు రాజకీయ భిక్షపెట్టింది మీరే

.. 15లో

**మరోసారి మనస్ఫూర్తిగా దీవించండి**

- మీ ఆశీర్వాదంతో ఈ స్థాయికి ఎదిగా..
- దేశం గర్వించేలా అభివృద్ధి చేశా..
- ఇంకా చేయడానికి సిద్ధంగా ఉన్నా..
- తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధిని చూడండి
- మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి
- సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి • మహనీయులను స్మరించుకొని నామినేషన్ దాఖలు